
ఆసిఫాబాద్ టౌన్ : కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి


కన్నెపల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నెన్నెల తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు


భీమారం : ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కాగజ్‌నగర్ : నిరసన సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

# కొర్రీల కాంగ్రెస్‌కు రైతులే బుద్ధిచెప్తరు

*కొర్రీల కాంగ్రెస్‌కు రైతులే దగిన బుద్ధిచెప్తారని మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నాలు చేపట్టారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేశారు. రోడ్లపై బైఠాయించారు. పలువురు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేశామని చెప్తూ రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ఈ విషయంలో మంత్రులు తలో మాటా అంటున్నారని, రుణమాఫీ విషయంలో వారికే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.*

- **హామీల అమలులో మోసం చేసిన్రు**
- **అవగాహన లేని మాటలతో రైతులను ఆగంజేస్తున్నరు**
- **మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తల మండిపాటు**
- **రుణమాఫీపై బీఆర్ఎస్ నాయకుల నిరసన ధర్నా**

మంచిర్యాల టౌన్, ఆగస్టు 22 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడారు. అన్నంపెట్టే రైతన్నలను మోసం చేసిన కాంగ్రెస్‌కు రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు.. కుంటిసాకులతో కాలం వెళ్లదీశారని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ఆగస్టు 15న చేస్తామన్నారని, కానీ, ఇప్పటివరకు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, ఎర్రం తిరుపతి, సాగి వెంకటేశ్వరరావు, అక్కూరి సుబ్బయ్య, పెట్టం లక్ష్మణ్, తాజుద్దీన్, కాటం రాజు, మధు, పల్లపు రాజు, శ్రీరాముల మల్లేశ్, పెంట ప్రదీప్, రమేశ్ యాదవ్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, ఆగస్టు 22 : దండేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఓట్లు దండుకునేందుకే హామీలు గుప్పించారని ఆరోపించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, వైస్ చైర్మన్ అక్కల రవి, నాయకులు గొట్ల భూమన్న, గోళ్ల రాజమల్లు, ముద్దసాని తిరుపతి, అల్లంల సంతోష్, బొమ్మెన మహేశ్, గొల్లపెల్లి అజయ్, అఫ్సర్, హరీశ్, అంజన్న, ఇసాకర్, సుధాకర్, తిరుపతి, మహిపాల్, రాకేశ్, రాజశేఖర్, ఇస్మాయిల్, తిరుపతి, సాయి, అఖిల్ పాల్గొన్నారు.

హాజీపూర్, ఆగస్టు 22 : హాజీపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రకటించినట్లుగా రైతులందరికీ రుణమాఫీ చేసేవరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాస్, మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు నయీం పాషా, మాజీ ఎంపీటీసీ జాడి వెంకటేశ్, దొనబండ మాజీ సర్పంచ్ జాడి సత్యం, నాయకులు సగాల కిష్టయ్య, బేర పోచయ్య, సామల బుచ్చయ్య పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఆగస్టు 22 : బెల్లంపల్లి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆర్డీవో హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మోసం చేస్తున్నారని విమర్శించారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, నాయకులు రేవెల్లి విజయ్, బొప్పు అర్జయ్య, సత్తయ్య, సాజిద్, వాజిద్, తాళ్లపల్లి మల్లయ్య, లింగపల్లి మల్లయ్య, పుల్లూరి మౌనిక్, సుందర్‌రావు, ఆవుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 22 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొన్నారు. ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులతో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు మర్సకోల సరస్వతి, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్సా పోచయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, ఆగస్టు 22 : కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ తీశారు. ఇక్కడ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై, మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు సాధ్యంకాని హామీలు ప్రకటించి, ప్రకటించి రైతులకు మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ శ్యాంరావు, నాయకులు రాజకుమార్, అంబాల ఓదెలు, మోయిన్, ఆవుల కాజ్‌కుమార్, సలీం పాల్గొన్నారు.

చెన్నూర్, ఆగస్టు 22 : చెన్నూర్ పట్టణంలోని పాత తహసీల్ కార్యాలయం ఎదుట బీఆర్‌శ్రీస్ నాయకులు ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ నాయకుడు రాజారమేశ్, మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, కోటపల్లి సింగిల్ విండో చైర్మన్ సాంబాగౌడ్, మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీనివాస్, దోమకొండ అనిల్, భీమారం మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజ్‌కుమార్ నాయక్, నాయకులు మేడ సురేశ్‌రెడ్డి, విద్యాసాగర్, నాయిని సతీశ్, రత్న సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

జన్నారం, ఆగస్టు 22 : జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, ఫజల్‌ఖాన్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ కమ్మల విజయధర్మ, రవీందర్‌రావు, పేరం శ్రీను, రైతులు పాల్గొన్నారు.

కాసిపేట, ఆగస్టు 22 : కాసిపేట మండల కేంద్రంలో చేపట్టిన ఆందోళనలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ సర్పంచులు ఆడె బాదు, అజ్మీరా తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, పార్టీ కార్యదర్శి మోటూరి వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాస్‌దేవ్, ఏనుగు మంజులారెడ్డి, లంక లక్ష్మణ్, పెంద్రం హన్మంతు, మచ్చ అశోక్, సుధాకర్ రెడ్డి, దుర్గం సాగర్, శేఖర్, కైలాస్, కరీం, మైసయ్య, రాజేశ్, ఆడె జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్, ఆగస్టు 22 : తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకుల ధర్నాతో వాహనలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి, విరమింపజేశారు. అనంతరం తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, మాజీ ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, నాయకులు దాగాం నారాయణ, మద్దికుంట రాంచందర్, భోనగిరి చంద్రశేఖర్, గడ్డం మణికుమార్, రావుల స్వామి, సంతోష్, క్రిష్టోఫర్, చింటు, క్రాంతిరావు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి, ఆగస్టు 22 : వేమనపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టి, అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురాణం లక్ష్మీకాంత్, కుబిడె మధూకర్, వెంకటేశం, బాపు, పద్మ, సంతోష్, రాజలింగు, భీమయ్య, సాయి, చరణ్‌రాజ్, రజోక్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం, ఆగస్టు 22 : భీమారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ నుంచి బస్టాండ్ వరకు బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ తీశారు. తహసీల్ కారాయలయంలో ఆర్ఐ స్రవంతికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు దాసరి మధునయ్య, నాయకులు భూక్యా రాజ్ కుమార్ నాయక్, కలగూర రమేశ్, పానుగంటి లచ్చన్న, ఆత్కూరి రాము, వేముల శ్రీకాంత్ గౌడ్, వేముల ప్రణీత్ గౌడ్, వడ్లకొండ కిష్టయ్య, భూక్యా రమేశ్ నాయక్, యువ నాయకులు దాసరి మణిదీపక్, భూక్యా రాజేశ్ నాయక్, భూక్యా నవీన్ నాయక్, సోదారి మల్లేశ్, వడ్ల కొండ పవన్ తదితరులు పాల్గొన్నారు.


హాజీపూర్‌లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావ్

కన్నెపల్లి, ఆగస్టు 22 : కన్నెపల్లి తహసీల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకలు రాస్తారోకో చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ, నియోజకవర్గ అధ్యక్షుడు జిల్లెల్ల మహేశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ కర్రె శంకర్, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజయ్య, నాయకులు భీమయ్య, అశోక్, రాములు, గణేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల, ఆగస్టు 22 : నెన్నెల తహసీల్దార్‌కు బీఆర్ఎస్ మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ఇబ్రహీం, సున్నం రాజు, మాజీ సర్పంచ్‌లు మల్లేశ్, శంకర్, సత్యనారాయణ, బాపు, మల్లయ్య, మాజీ ఎంపీటీసీ తిరుపతి, శ్రీనివాస్, చీర్ల మొండన్న, అంజన్న, అరుణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్, అగస్టు 22 : జైనూర్ మండల కేంద్రంలోని ప్రధా రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ తీశారు. కుమ్రం భీం చౌరస్తాలో రాస్తారోకో చేశారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్‌రావ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇంతియాజ్ లాలా, మాజీ ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీలు కుమ్ర భగ్వంత్ రావు, ఆత్రం జుగది రావు, మాజీ సర్పంచులు మడావి భీమ్‌రావ్, మెస్రం నాగోరావ్, కుమ్ర కేశవ్, ఆత్రం సాయాజీ రావ్, గెడం లక్ష్మి నరహరి, నాయకులు మెస్రం అంబాజీ, ముండే సతీశ్, పెందూర్ లచ్చు, మెస్రం నాగోరావ్, నారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, ఆగస్టు 22 : వాంకిడి మండల కేంద్రంలోని నాగ్‌పూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్ ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏఎంసీ చైర్మన్ జబోరే పెంటు, మాజీ సర్పంచ్ బండే తుకారాం, ఖమాన మాజీ ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ రాజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ వినోద్, నాయకులు ఎం అశోక్, ఎంగిలి రాకేశ్, రాజ్‌కుమార్, గౌరయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి, ఆగస్టు 22 : తిర్యాణి మండల కేంద్రంలో చేపట్టిన ధర్నాలో మాజీ ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యం రాజయ్య, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీలు ఆత్రం చంద్రశేఖర్, వెడ్మ కమల, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మగోని శంకర్ గౌడ్, గాయెంగి మల్లేశ్, సామనపల్లి బ్రహ్మం, పోలాస రమేశ్, కిలిశెట్టి శంకరయ్య, మాసాడి రామన్న, పులి అర్జున్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, ఆగస్టు 22 : కెరమెరి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ గోడం సంతోష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం, మాజీ జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రూప్‌లాల్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ రిజ్వాన్, కుమ్రం భీంరావ్, తొడసం జగన్నాథ్‌రావ్, కేంద్రె జాలాజీ, కంబాల వినేశ్, కుడ్మెత సోము, షేక్ ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.


జైనూర్ : ప్రధాన రహదారిపై బైఠాయించిన రైతులు, నాయకులు


వాంకిడి : ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


తిర్యాణి : తహసీల్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు


కెరమెరి : డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు


నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-325792-AII

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677


## పశుగణన పకడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్ టౌన్,ఆగస్టు 22 : జిల్లాలో పశు గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా పశువైద్యాధికారి సురేష్‌తో 21వ అఖిల భారత పశుగణనలో భాగంగా పశువులకు అందించే వైద్య సేవలపై పశు వైద్యాధికారులు, గోపాలమిత్ర సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 31లోగా పశుగణన కార్యక్రమాన్ని పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందించాలని, ఈ క్రమంలో సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని తెలిపారు. అనంతరం అఖిలభారత పశుగణన కార్యక్రమ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశుగణన నోడల్ అధికారి విజయకుమార్ పాల్గొన్నారు.

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. డీఆర్డీవో దత్తారాం, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సహాయ ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డీఆర్డీవో దత్తారాంతో కలిసి మహిళా శక్తి పథకం యూనిట్ల నిర్వహణపై ఏపీఎంలు, సీసీలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకంలో పొందుపర్చిన అంశాల సంబంధిత యూనిట్లను జిల్లాలో త్వరగా ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 22 : జిల్లాలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఈసీఐఎల్ హైదరాబాద్ ప్రతినిధి ఆర్ రమేశ్ పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులను గురువారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి పరిశీలించారు. కేజీబీవీ, పీవీటీజీ పాఠశాలను సందర్శించి, ఆయా పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, డీఈవో అశోక్ పాల్గొన్నారు.

## పోలీస్ వాహనాల తనిఖీ

బెల్లంపల్లి, ఆగస్టు 22 : బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ వాహనాలను రామగుండం సీపీ శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. కమిషనరేట్ కార్యాలయంలో పరిశీలించి, తగు సూచనలు చేశారు. వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా సాఫీగా ప్రజాసేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహన అధికారులకు సూచించారు. బెల్లంపల్లి సబ్‌డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్‌హెచ్‌వోలతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో సీపీ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, బెల్లంపల్లి సబ్ డివిజన్‌లోని సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎంటీవో సంపత్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు సమర్థంగా నిర్వహించాలి

మందమర్రి, ఆగస్టు 22 : మందమర్రి మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పనులను సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలో గురువారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులు, కార్యాలయ పరిసరాలు, ప్రజాపాలన సహాయ కేంద్రాన్ని పరిశీలించారు. 1,2,8, 14,18 వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. యాపల్, గాంధీనగర్, రామాలయం, మార్కెట్ ఏరియాల్లో పర్యటించి, చెత్తకుండీల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నులిగొండ వెంకటేశ్వర్లు, డీఈ సుమతి, ఏఈ అచ్యుత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, మేనేజర్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేకే ఓసీ సమీపంలో వైకుంఠధామం నిర్మించాలి

మందమర్రి, ఆగస్టు 22 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని కేకే ఓసీ సమీపంలో వైకుంఠధామాన్ని నిర్మించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆ స్థలాన్ని పరిశీలించారు. కేకే ఓసీ సమీపంలో గల ఖాళీ స్థలాన్ని స్థానిక యాపల్, అంగడిబజార్, పాతబస్టాండ్ ఏరియాలకు చెందిన ప్రజలు దశాబ్దాలుగా స్మశానవాటికగా వాడుకుంటున్నారన్నారు. కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేయగా, ప్రజలు అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలకు మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు సూరిబాబు, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేశ్, మేడిపల్లి మల్లేశ్, కనకం రవీందర్, మారం రామకృష్ణ, ఏల్పుల కిరణ్, ఎండి.ముస్తఫా, కొల్లూరి రతన్, కుమార్, తిరుపతి, సంతోశ్, అందె శ్రీకాంత్, రాము నూరి రాజేశ్, ఎండీ ఇమ్రోజ్, వంశీ, సన్ను, సాగర్ పాల్గొన్నారు.

## ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన

చెన్నూర్ రూరల్/చెన్నూర్, ఆగస్టు 22 : మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ చెన్నూర్ ఎంఈవో కార్యాయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు తరలివెళ్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం (సీఐటీయూ) సభ్యులు కరీమా, సమ్మక్క, బూధక్క, ఉమారాణి, మధునక్క మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## కథల పుస్తకాలతో పఠనాశక్తి పెంపు

తిర్యాణి, ఆగస్టు 22 : కథల పుస్తకాల వల్ల పిల్లల్లో పఠనాసక్తి పెంపొందుతుందని మండల విద్యాశాఖ నోడల్ అధికారి అంజయ్య పేర్కొన్నారు. మండలంలోని దుగ్గాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రూం టూ రీడ్ సంస్థ ఆధ్వర్యంలో రీడింగ్ క్యాంపెయిన్ నిర్వహించారు. కార్యక్రమంలో రూం టూ రీడ్ సంస్థ బ్లాక్ కో ఆర్డినేటర్ శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూతోనే సమస్యలు పరిష్కారం


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి

తాండూర్, ఆగస్టు 22 : ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించడంలో పీఆర్టీయూటీఎస్ ముందుంటుందని జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. బోయపల్లి పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన పీఆర్టీయూ సర్వసభ్య సమావేశంలో తాండూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంబరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా భువనగిరి మధుసూదన్, అసోసియేట్ అధ్యక్షుడిగా అజీముద్దీన్, మహిళా ఉపాధ్యక్షులుగా మీసాల శైలజ, కార్యదర్శగా తిరుక్కోవెల రమేశ్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా మాసాడి శ్రీరాములు, భరత్ కుమార్ వ్యవహరించారు. బత్తుల రవిందర్, జిల్లా మహిళా గౌరవాధ్యక్షురాలు బండ శాంకరి, ఉమాదేవి, బాస జయప్రద, హరి ప్రసాద్, శ్రావణ్‌కుమార్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్నింటా రాణించాలి

నస్పూర్, ఆగస్టు 22 : ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు అన్నింటా రాణించాలని మంచిర్యాల డీఈవో యాదయ్య పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ, తెలంగాణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ప్రారంభించారు. 185 దివ్యాంగ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. విద్య కో-ఆర్డినేటర్ చౌదరి, ఎంఈవో పోచయ్య, సత్యనారాయణ, మధుబాబు, డాక్టర్లు రూపేశ్‌కుమార్, శివప్రతాప్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## రిలీవ్ చేయాలి

కౌటాల, ఆగస్టు 22 : ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందురావు అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లోని ఉపాధ్యాయులను గురువారం కలిసి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సుల్వ ప్రశాంత్, భగవాన్, సఫల్ తదితరులున్నారు.

## ఒకరి ఆత్మహత్య

కాగజ్‌నగర్, ఆగస్టు 22 : పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీ భోబి ఘట్ ఏరియాకు చెందిన శివకుమార్ (45) గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ శంకరయ్య తెలిపారు. పేపర్ మిల్లు కార్మికుడైన శివకుమార్ భార్య ఎనిమిదేళ్ల క్రితం విడిచి వెళ్లిపోయింది. మనస్థాపానికి గురై, ఉరేసుకున్నాడు. పెద్దనాన్న రాంచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ట్రస్మా కార్యవర్గం


ఎర్ర సంపత్

జన్నారం, అగస్టు 22 : ట్రస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సిద్ధయ్య, ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా అమరగొండ సతీశ్‌గౌడ్(వివేకనంద పాఠశాల, కలమడగు), ప్రధాన కార్యదర్శిగా కస్తూరి సతీశ్ (కృష్ణవేణి స్కూల్, పొనకల్), కోశాధికారిగా ఎర్ర సంపత్(రాఘవేంద్ర హైస్కూల్, పొనకల్) ఎన్నికయ్యారు.

## ఘనంగా జానపద దినోత్సవం

బెల్లంపల్లి, ఆగస్టు 22 : తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి కళావేదికలో గురువారం జానపద ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధూకర్, పట్టణాధ్యక్షుడు జంజర్ల దినేశ్‌కుమార్, కళాకారులు బొంకూరి రాంచందర్, తోటపల్లి రాజేశ్వర్, బొంకూరి రవికుమార్, పొతర్ల లింగయ్య, ఇనుము రాయమల్లు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికురాలి మృతి

తిర్యాణి, ఆగస్టు 22 : తిర్యాణి పంచాయతీలో కార్మికురాలు పార్వతీబాయి (53) అనారోగ్యం గురువారం మృతి చెందింది. జీపీ కార్యదర్శి రాజేశ్వరి, కారోబార్ తిరుపతి సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలకు రూ.5వేల తక్షణ సాయం అందజేశారు. పంచాయతీ సిబ్బంది చిలుక రవి, గద్దల నరేశ్, చిలుక రాములు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిని కాపాడిన బ్లూకోల్ట్స్ సిబ్బంది

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 22 : మంచిర్యాల పట్టణంలోని రైల్వే ట్రాక్‌పై పడుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయిన వాటర్ ట్యాంక్ ఏరియాకు చెందిన హరిదాస్ సాయికృష్ణను మంచిర్యాల బ్లూకోల్ట్స్ పోలీసులు కాపాడినట్లు పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. డయల్ 100కు కాల్‌రాగా, బ్లూకోల్ట్స్ కానిస్టేబుళ్లు సత్యనారాయణ, రాజకుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి, సాయికృష్ణను కాపాడు. అతడికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి, ప్రభుత్వ దవాఖానలోని డీ అడిక్షన్ సెంటర్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

## ఒకరి అరెస్టు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 22 : గృహ హింసా కేసులో సీసీసీ నస్పూర్‌కు చెందిన లగిశెట్టి సందీప్ కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల పట్టణ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కే నరేశ్ కుమార్ గురువారం తెలిపారు. 2016లో రిజిస్టరైన గృహహింసా కేసులో లగిశెట్టి సందీప్ కుమార్‌కు జేఎఫ్‌సీఎం (ఎక్సైజ్) నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ నుంచి ఔట్ సర్క్యులర్ జారీ చేయగా, 20న ఇండియాకు వస్తూ చెన్నై ఎయిర్‌పోర్టులో పోలీసులకు పట్టుబడ్డాడు. నిందుతుడిని అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా మంచిర్యాల స్పెషల్ జేఎఫ్‌సీఎం (ఎక్సైజ్) మెజిస్ట్రేట్ ఉషనిషధ్విని 14 రోజుల రిమాండ్, జైలు శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎన్ శ్రీనివాస్, ఎంఏ నిసార్, జీ రామేశ్వర్, టీ నరేశ్‌ను అభినందించారు.